పత్రికా ప్రకటన	తేది:31.07.2018.

జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి మంజూరు చేసే ఆర్థిక సహాయం పొందడానికి ఆగస్టు 10, 2018వ తేదీ వరకు దరఖాస్తులను పంపవలసిందిగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

జూన్ 2, 2014 తర్వాత మరణించిన జర్నలిస్టుల కుటుంబాలవారు, జర్నలిస్టు వృత్తిలో ఉంటూ అనారోగ్యం బారిన పడి పని చేయలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే ఈ ఆర్థిక సహాయానికై దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి లబ్ది పొందిన వారు ఇప్పటికే మీడియా అకాడమీకి దరఖాస్తులు పంపినవారు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని సూచించారు.

దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పౌర సంబంధాల అధికారులైన ఉప సంచాలకులు, సహాయ సంచాలకులు, డి.పి.ఆర్.ఓ.ల ద్వారా ధృవీకరించిన దరఖాస్తులను మీడియా అకాడమి కార్యాలయానికి పంపించాలని ఆయన కోరారు.

దరఖాస్తులను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి, హైదరాబాద్ చిరునామా ఇ.నెం.5-9-166, ఛాపెల్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్-500001 చిరునామాకు పంపవలసిందిగా ఆయన తెలియజేశారు. ఇతర వివరాలకు ఈ కార్యాలయ ఫోన్ నెం. 040-23298672, 040-23298674 లను సంప్రదించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల సంక్షేమ నిధికి సంబంధించిన దరఖాస్తులను www.ipr.tg.nic.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

---

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి, హైదరాబాద్.